
# ఒక సువార్తీకునిగా పని చేయండి

## DO THE WORK OF AN EVANGELIST




Rev. David Koenig

రెవ. డేవిడ్ కీని



IMMANUEL BIBLE COLLEGE

CLCI - Christianpet Nidubrolu

# ఒక సువార్తీకునిగా పని చేయండి

## Do the work of an evangelist (part 1)

### పరిచయం (Introduction)

క్రొత్త నిబంధనలో "సువార్తీకుడు" అను పదం అనేక సార్లు ఉపయోగించబడినది కారణం క్రొత్త నిబంధన కాలంలో దేవుడు తన సంఘమునకు ఇచ్చిన స్వేచ్ఛ ఉపయోగించి సువార్తీకరణ చేయుటకు సంఘమునకు అధికారము ఉన్నది కనుక. ఒక సువార్తీకుని పని ఏమనగా ఆ పదంలోనే దాని అర్థం ఉన్నది, సువార్తీకుడు అనగా "సువార్తను వ్యాపింపచేయువాడు".

- అ.కా 21: 8 లో ఫిలిప్ప **"సువార్తీకునిగా"** పిలువబడ్డాడు. అతను అపొస్తలులకు సహాయంగా యెరూషలేములో ఎంచుకోబడిన ఏడుగురు పెద్దలలో ఒకడు. అతడు ఒక సంఘపెద్దగా మాత్రమే తన పని పరిమితం చేయలేదు. ప్రభువు అతనిని ఒక ఆధ్యాత్మిక పంట ప్రయోజనాల నిమిత్తం సమరయ దిగువ ప్రాంతంలో ఉంచాడు. అతడు ఇథియోపియునికి సువార్త ప్రకటించుట మనం చూడగలం.



- ఎఫెస్సీ 4:13లో ఆ కాలంలో సంఘ కార్యకలాపాలు చేసేవారి జాబితాలో "సువార్తికుడు" కూడా ఉన్నాడు. ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని **సువార్తికులనుగా**ను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను.
- ఎఫేస్సి ప్రాంతంలో పౌలుద్వారా పని అప్పగించిబడిన తిమోతి, ఈరీతిగా ప్రోత్సహించబడ్డాడు. II తిమోతి 4:5 "అయితే నీవు అన్నివిషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, **సువార్తికుని** పనిచేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము."

**2 Timothy 4:5**

"But you, keep your head in all situations, endure hardship, do the WORK OF AN EVANGELIST, discharge all the duties of your ministry."

ఈ అధ్యయనంలో తప్పనిసరిగా, మనము సువార్తను ఎలా ప్రకటించి సువార్తీకరణ చేయాలో తెలియ జేయబడినది. మొదటిగా మనము ఆత్మ యొక్క సాధనాలుగా ఎలా పరిగణలోకి తీసుకోబడ్డామో చూద్దాం. అయితే దీనివలన మన సువార్తీకరణ ప్రయత్నాలు ఏవిధంగాను తగ్గవు. రెండవది, మన ప్రయత్నాలలో ఎల్లప్పుడూ మన దృష్టి క్రీస్తు మీద పెట్టాలి మరియు ఆయనను మాదిరిగాను కేంద్రంగాను గుర్తుంచుకోవాలి. మూడవదిగా, మనము ఈ సువార్తీకరణ గురించి కొన్ని విషయాలను జాగ్రత్తగా ఆలోచించాలి పైగా ప్రార్థన చేయాలి.





**<u>మనము ఆత్మ యొక్క సాధనాలు</u> We are the Spirit's Instruments.**


మన చుట్టూ ఉన్న ప్రపంచానికి సువార్త అందించే విషయంలో దేవుడు మన ద్వారా పని చేస్తాడు. మనము పౌలు యొక్క ప్రయత్నాలు గమనించి చూస్తే అతడు దేవుని పరికరం అయినా , అతను సువార్తీకరణ ప్రయత్నం కొనసాగించేందుకు తన శక్తివంచన లేకుండా చేసిన కృషిని గమనించండి.

<u>పౌలు రచనలన్నిటి</u> యొక్క శ్వాస "సువార్త ప్రభోధం"





- I కొరి. 9:19-23లో పౌలు ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని సంపాదించాలని, కొందరిని గెలవాలని అందరికి అన్నివిధముల వాడనైయున్నానని తెలియ జేస్తున్నాడు. అతను దేవుని ఆధారపడినానని తన పత్రికలో రాశాడు కాని తన మీద తాను ఆధారపడలేదు.
- II కొరి. 6:4 లో పౌలు ఈ విధంగా చెప్పుచున్నాడు, "మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు కలుగజేయక..." దేవుని చిత్త ప్రకారం వ్యక్తుల రక్షణ విషయంలో ఒక్కోసారి మనం కొంత సమయం వృధా కూడా చేయవచ్చు. ఇది మనలోని నిర్లక్ష్యం ద్వారా కావచ్చు. కానీ అంతిమంగా దేవుని కృపా సువార్త సందేశం ఇచ్చుట మరియు తీసుకొనుట అనునది నిరోధించబడడానికి దాని వెనుక ఉన్న అపవాదే కారణం. మరియు అపవాది మనలను తన సాధనాలుగా కూడా ఉపయోగించవచ్చు.






- II కొరి.5:11లో మనము మనుష్యులను ఎలా ఒప్పించాలో వ్రాయబడి ఉన్నది. ఇది దేవుని ప్రేమ సందేశంతో కూడినదై ఉంది. వచనం 14 లో "అందరి కొరకు మృతి పొందినవానిపై" సువార్త కేంద్రీకృతమై ఉంది. మన ఉద్దేశ్యాలు మరియు మన చర్యలు మనిషి కోసం దేవుని యొక్క ప్రేమను గూర్చి సాక్ష్యమిస్తూ ఉండాలి.
- II కొరి. 10:5 ప్రకారం మనం మన మాటలతో "మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...." ఇక్కడ పాల్ యొక్క వివరణలో ఏవిధంగానైనా సువార్తీకరణ ఎలా కొనసాగించాలో తెలియజేయుచున్నాడు. ఇది కేవలం జంట ప్రకటనలు కాదు కానీ మనము సువార్త విస్తరణచేయుట ఎంత అవసరమై ఉన్నదో తెలియజేయు ఒక క్షుణ్ణమైన వివరణ.

పాల్ ఏమి వ్రాశాడో వాటి యొక్క అర్థం తెలియజేయు <u>పౌలు యొక్క కొన్ని చర్యలను</u> మనం పరిశీలనగా చూద్దాం.





- అ.కా 13:43లో సమాజమందిరములోని యూదుల సమావేశం తరువాత వారు "దేవుని కృపయందు <u>నిలుకడగా</u> నుండవలెనని" వారిని హెచ్చరించిరి. మరల సమాజమందిరములో పౌలు మరియు బర్నబాలు <u>ధైర్యముగా</u> మాట్లాడిరి. వచనం 46. తమ యొక్క మొదటి మిషనరీ ప్రయాణం గురించి ఇది తెలియ చెప్పటేకాక మిగతా మిషనరీ ప్రయాణాలఅంతటా వారు ఎలా వున్నారో కూడా ఇది చూపిస్తుంది. యేసును ప్రకటించడంలో తీవ్రమైన ప్రయత్నం చేయాలి.
- అ.కా 17:1-4 ప్రకారం థెస్సలొనీకలో పౌలు మళ్ళీ మళ్ళీ సమాజమందిరములోనికి వెళ్లి దేవుని వాగ్దానాలు యొక్క పరిపూర్తి చేయుటకు క్రీస్తు సువార్త గురించి మాట్లాడటం మనం చదవగలం. . పాల్ యొక్క కార్యాచరణను వర్ణించడానికి వాడిన పదముల గమనించండి: తర్కించారు, వివరించారు ప్రకటించారు నిరూపించాడు. సాధ్యమైనంత వరకు ఏ విధంగానైన అతను వాక్యాన్ని మాట్లాడానికి ప్రయత్నించాడు..

- తరువాత అ.కా 17: 16-34లో మనం పాల్ ఏథెన్స్ లో ఎక్కడకు వెళ్లినా అక్కడ యేసును గూర్చి ప్రకటించడమే పనిగా పెట్టుకున్నాడు. అది యూదుల సమాజమందిరమైన లేక అనుదిన సంతవీధియైన లేక అరియోపగు సభలోనైనా (మార్స్ హిల్ పై) ఇంకా ఎక్కడైనా సరే! సాధారణ ప్రజలకు మరియు ప్రభావవంతమైన ప్రజలకు జాతి మత తారతమ్యాలు లేకుండా ప్రకటించడం జరిగింది.





- అ.కార్యములు 19:8-10లో పాల్ ఎఫెసులోను మరియు దాని పరిసర ప్రాంతాలలోను మళ్ళి మళ్ళీ క్రీస్తును ప్రకటించాడని మనం నేర్చుకొంటున్నాం. మొదటిగా మూడు నెలల కాలాన్ని పేర్కొన్నారు. ఆపై రెండు సంవత్సరాల కాలం పేర్కొనబడినది. కారణం కేవలం యేసును ప్రకటించడమనేది ఎలా కొనసాగించాలో ఇక్కడ స్పష్టంగా తెలియజేయబడినది. ఇక్కడ పౌలు వాడిన పదాలు గమనించండి. "నిర్భయముగా మాట్లాడుతూ", "వాదిస్తూ," "ప్రాధేయపడుతూ."

ఇదంతా కూడా సువార్తీకరణ అనుదానిని ఎవరైనా లేదా ప్రతిఒక్కరూ, ఎక్కడైనా లేదా ప్రతిచోటా, ఎప్పుడైనా లేదా ఎల్లప్పుడూ ఎలా చేయాలో స్పష్టంగా తెలియజేయడమే. భిన్నమైన శ్రోతలకు మనం మన సువార్తను వినిపించాల్సి ఉంటుంది. మరియు మనం చెప్పే సువార్త పదాలు మన గుండె లోతుల్లో నుండి రావాలి.



ఈ సువార్త ప్రకటన కొరకు మనము గట్టిగా ధృఢమైన విశ్వాసం కలిగి ఉండాలి. యూదా 3 ఒక్కోసారి మనం మన శరీరానికి వ్యతిరేకంగా పోరాడాల్సి ఉంటుంది. కారణం మన శరీరం మనలను సువార్త ప్రకటనకు వ్యతిరేకంగాను సోమరితనంగాను కొన్నిసార్లు భయంకరంగాను ఉండుటకు ప్రేరేపిస్తుంటుంది . అయితే సువార్త ప్రకటనలో దేవుడు మనకిచ్చిన ఉన్నతమైన స్థానం గుర్తుంచుకోవాలి. మనం మన దేవునికి రాజులైన యాజక సమూహము. ప్రకటన 1:6, 5:10. అటువంటి మనము దేవుని యొద్ద నుండి నేర్చుకొన్నది మాట్లాడకుండా ఉండలేము. దేవుని ఆలోచనను ప్రకటించడానికి నీవు అంగీకరిచినప్పుడు ఉన్న ఆమొదటి తీవ్రతను చూడు. అ.కా 20:27 మనం తప్పనిసరిగా ఒకేసారి ఈ సువార్తీకరణ పని చేయాలని లేదు. మన కాలక్రమంలో సమయానుకూలతను బట్టి మరియు నిరంతరంగా చేయండి. ఇది లోతుగా నాటే విషయమే గాని పైపైనే ఉంచే విషయంకాదు. మరియు ఇది నిరంతరం కొనసాగు విషయం. మనకు అనుగ్రహించబడిన తలంతులను మనం సువార్తను ప్రకటన సేవలో ఉపయోగించవలసి ఉన్నది. “పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెనని” ప్రభువు తన భూలోక పరిచర్యలో చెప్పిన మాట జ్ఞాపకం చేసుకుందాం. యోహాను 9:4. రాత్రి వచ్చుచున్నది గనుక అది రాకముందే మనం కూడా పని చేయాలని, రాత్రి వస్తే, అప్పుడెవడును పనిచేయలేడని గ్రహించి నమ్మకంతో యేసు మీద దృష్టి కేంద్రీకరించి మన పనిని ముగించాలి.




ఒక వాక్య వివరణ = మార్కు 11:23

మార్కు 11:23 ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్ర ములో పడవేయబడమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

ఎటువంటి సందేహం లేకుండా ప్రార్ధన చేయాలని ఇక్కడ ఈ వాక్యంలో యేసు బోధిస్తున్నాడు మరియు దానిని స్పష్టంగా చెప్పుట కొరకు తన భాషా శైలిలో భాగంగా ఒక అతిశయోక్తిని వాడాడు. ఇది ఒక ప్రభావంతమైన ఫలితం కొరకు వాడబడిన అతిశయోక్తిగా ఉంది. యేసు “ఒక ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుటకు కంటే ఒక ఒంటె సూది యొక్క బెజ్జంలోనుండి వెళ్ళడం సులువని చెప్పడం” గురించి ఆలోచించండి. ఒక ఒంటె సూది బెజ్జంలోనుండి వెళ్ళడం సాధ్యంకాదు. ఇది భాషా శైలి. ఒక

ప్రభావంతమైన ఫలితం కొరకు వాడబడినదిగా ఉంది. యేసు తన యొక్క అనుచరులందరు దేవుని పూర్తిగా నమ్ముతూ ప్రార్థన చేయాలని కోరుకుంటున్నాడు. యేసు గెత్సెమనేలో ప్రార్థన చేసినప్పుడు "అయినా నా ఇష్టం కాదు నీ చిత్త ప్రకారమే జరగనిమ్మని" కోరాడు. కనుక ప్రార్థించేటప్పుడు ఈ విషయాన్ని ఎల్లప్పుడు మనం మనస్సులో ఉంచుకోవాలి. యాకోబు 4:13-15లో ప్రతిది కూడా మన చిత్త ప్రకారం కాకుండా దేవుని చిత్త ప్రకారమే జరుగుతుందని బోధింపబడ్డాము. "కనుక ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇది అది చేతమని చెప్పకొనవలెను."

# ఒక సువార్తీకునిగా పని చేయండి

## Do the work of an evangelist - రెండవ భాగం-part 2

**ఒక మాదిరిగాను మరియు విషయకేంద్రంగాను మన దృష్టి ఎల్లప్పుడు యేసు మీద ఉంచడం ఎంతో అవసరం.**



యెషయా 42:2 "అతడు కేకలు వేయడు అరువడు తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు" ఇది ఆయన యొక్క విధేయత ఎలా ఉంటుందో వివరించు ఒక అద్భుత ప్రవచనం. క్రీస్తులో ఉన్న ఈ వినయం మనకు కూడా అవసరం. బహిరంగ సువార్త ప్రకటన చేయకూడదనేది ఈ వాక్యం యొక్క అర్థం కాదు. యేసు కొండమీద, మైదానాలలో మరియు దోనేమీద కూడా ఈబహిరంగ సువార్త ప్రకటనను చేశాడు. "మీకు చెప్పబడినది మేడలమీద ప్రక టించుడి" అని కూడా యేసు మనకు తెలియజేచాడు. మత్తయి 10: 27

క్రీస్తు యేసు లోని ఈ వినయ పూర్వకమైన మనస్సు మనం కూడా కలిగి ఉండాలని మనం కోరుకోవాలి. మనం దేవుని లేఖనాల మీద కుమ్మరింపబడినప్పుడు ఇది ఆయన ఆత్మ ద్వారా మనకు అనుగ్రహింపబడుతుంది. యేసు ఎప్పుడు తనకు మహిమ రావాలని కోరుకోలేదు గాని ఎప్పుడు తండ్రినే మహిమ పరిచాడు. అయన కేవలం ప్రదర్శన కోసం తన పని చేయడం లేదు మన నిమిత్తం అన్ని నెరవేర్చుట కొరకు మరియు ఆయన ఎవరో మనం సులభంగా తెలుసుకొనుటకు ఆయన చేశాడు. ఒక సామాజిక లేదా రాజకీయ పద్ధతిలో కొంతమంది ఆకర్షించునట్లుగా ఆయన ఆ రీతిని కోరుకోలేదు.

తాము చేయు పనులన్నింటిని మనుష్యులు చూచునట్లు చేయు పరిసయ్యులు మరియు శాస్త్రులు యొక్క వేషధారణను గూర్చి ఆయన హెచ్చరించాడు. మత్తయి 6:5 మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము. మన గొప్పదనం గూర్చి మనం కోరుకోకుండా విదేయతలో క్రీస్తును మాదిరికరంగా అనుసరించాలి. మనం తగ్గాలి ఆయన హెచ్చించబడాలి. యాకోబు బావి వద్ద స్త్రీ మరియు నికొదేముతో యేసు యొక్క రెండు దీర్ఘ సువార్తీకరణ సంఘటనలు చూస్తే, తాను వారిని పరలోక గృహమునకు చేర్చు వారియొక్క విమోచకుడే గాని తాను ఏ మాత్రం భూలోక మహిమను కోరువాడు కాడనే సంగతిని వారు తెలుసుకోవాలని ప్రభువు కోరుకుంటున్నాడు.

మనం సువార్తీకరణ చేస్తున్నప్పుడు క్రీస్తు కలిగిన ఇటువంటి విధేయత అను మనస్సుని మనం కూడా కలిగి ఉండాలి. సువార్త ప్రకటన చేస్తున్నప్పుడు మన మనస్సు క్రీస్తు మీద కేంద్రీకరించాలి. ఫిలిప్పీ 2:1-11.

**ప్రార్థనా పూర్వకంగా ధ్యానించ వలసిన కొన్ని సువార్తీకరణ సూత్రాలు: Evangelizing Points to Ponder in Prayer**


సువార్తీకరణ విషయంలో మనం పాటించవలసిన కొన్ని అసంపూర్ణం కాని విషయాలు. సువార్తీకరణలో ఈ క్రింది విషయాలు మనకు ప్రార్ధనలో మరింత ఆలోచనను ప్రేరేపణను మనకు కలిగిస్తాయి.




- నశించినదానిని వెదకి రక్షించుటకు యేసు వచ్చాచు. లూకా 19:10. జక్కయ్యతో సంభాషణ తరువాత యేసు దీనిని పేర్కొన్నారు. సువార్తీకరణ విషయంలో మన దృష్టి దేని మీద కేంద్రీకరించాలో ఇది తెలియ జేస్తుంది. ఇప్పటికే సహవాసంలో ఉన్నవారిపై మనం ఎక్కువ సమయం ఖర్చు చేస్తున్నాం కాని బయట ఉన్నవారిగూర్చి ఎంత ప్రయత్నం చేస్తున్నాం? తప్పిపోయిన నాణెం, తప్పిపోయిన గొర్రెలు, తప్పిపోయిన కుమారుడు యొక్క ఉపమానాలు గుర్తుంచుకోండి.
- చేరనివారిని చేరుకోవడం అనగా అర్థం సువార్త అందని వారిని చేరుకోవడమే. అంద్రేయ పేతురుని కలసినప్పుడు అంద్రేయకు ఏమి తెలుసో అది పేతురుకు తెలిసియుండలేదు. తనకు తెలిసినదానిని ఒక సోదరుడు మరియొక సోదరునికి చెప్పాడు. యోహాను 1:35-42 ఫిలిప్ప నతానియేలును కలసినప్పుడు, ఫిలిప్పకు ఏమి తెలిసి యుండెనో అది నతానియేలుకు తెలిసి యుండలేదు. యోహాను 1:43-51. అపరిచితులను చేరుకోవడం గూర్చి ఆలోచించు. వారు మన శత్రువులు కావచ్చు. వారు మనం కలుసుకోవడానికి ఇష్టపడని వారు కావచ్చు. లేక చేరని వారు ఒక లుదియా కావచ్చు, లేదా ఒక

ఫిలిప్పిలోని చెరసాల నాయకుడు కావచ్చు లేదా కోర్నేలి కావచ్చు. Iపేతురు 3: 15 లో అడుగు ప్రతివానికిని విత్తనమును ఇవ్వవలసి యున్నదని మనం గుర్తు చేయబడుచున్నాము. ఎవరికైనా రక్షణను అందచేయండి. మరియు మీరు మీ విశ్వాసమును విస్తరింపబడి తద్వారా వారిని చేరుకోకపోతే వారు మిమ్ములను ఎలా పిలువగలరు?


- పౌలు రోమా సంఘానికి వ్రాసిన విధంగా మన ముందు ఒక గొప్ప లక్ష్యం ఉంచబడినది. రోమా 15:20. ఇంకొకరు వేసిన పునాదిమీద పౌలుగారు నిర్మించాలని కోరుకోవడంలేదు. ఆ లక్ష్యమే పౌలుకు స్పెయిన్ ఆలోచనను కలిగించింది. క్రొత్తవారిని చేరుకోవాలనుకున్నప్పుడు క్రొత్త ప్రాంతాలను వెదకాలి.




- ఆపై ప్రేమ ఉంది. మనం వాక్యాన్ని మరియు క్రియలను ప్రేమించాలి. I యోహాను. 3:18. మన విడుదల కొరకు వధించబడి తిరిగిలేచిన రక్షకుని గూర్చిన విలువైన సువార్తను ప్రకడించడానికి ఎంత గొప్ప ప్రేమ కావాల్సియున్నది. మనం ప్రజలతో మాట్లాడునప్పుడు నిజంగా వారిమీద మనకు ఆసక్తి ఉన్నదా? వారితో పరిపూర్ణ చర్చ కొనసాగించుటకు కావలసిన విషయ పరిజ్ఞానం, సాధారణత్వం మరియు పరిచయం ఉండుట కొరకు కావలసినవాటిని మనం వేదకుచున్నామా? ఇతరులతో మాట్లాడే అవకాశం యొక్క కిటికీలు మనం తెరచుటకు చూస్తున్నామా? II కోరి. 5:14 ప్రేమ అనునది మనలను కదిలించేది, నడిపించేది, ముందుకు త్రోసేది, నియంత్రించే ఉద్దేశ్యంను కలిగి ఉన్నదని మనం చూడాలి. మన కొరకు ఆయన చూపిన ప్రేమే, ఇతరులపై మనం కనపరచవలసి యున్నది.
- మనము ప్రకటన చేసిటప్పుడు, మాట్లాడబోయే ముందుగాని లేదా తరువాత గాని మనం ప్రార్ధన చేస్తున్నామా? ఇతరులకు ఈ రక్షణ సందేశాన్ని తెలియజేడానికి మన శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలి. పౌలు మాదిరిగా మనం కూడా ఇతరులను ఒప్పించడానికి ప్రయత్నించాలి. అ.కా. 18:4, II కొరి. 5:11. మన హృదయంలోపల నశించిపోయే ప్రజలపై ఎంతో వేదనతో ఈ సువార్తీకరణలో ఎంతో వ్యక్తిగతంగా పాల్గొనాలి. రోమా. 9:2. మరియు దేవుడు వారి హృదయాలపై పని చేయులాగున మనం ప్రార్థించవలసి యున్నది.
- (పాల్ చెప్పినట్లుగా) గెలవడానికి క్రీస్తు కొరకు మనం ఒక ఉద్దేశపూర్వక ప్రయత్నం చేసుతున్నామా? I కొరి. 9:19-23 "గెలుచుట," "రక్షించుట," "సంపాదించుట" అను పదాలను ఈ వాక్య భాగం ఉపయోగిస్తున్నది. మన ఉద్దేశపూర్వక ప్రయత్నాలు ఎలా ఉండాలో ఈ పదాలు చక్కగా తెలియజేస్తున్నాయి.




- అ.కా 5:42లో ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి. ఒక అధికారిక నేపథ్యంలో గాని లేదో ఒక అనధికారిక నేపథ్యంలో గాని మనము కూడా అనుదినము యేసును గూర్చి ప్రకటించాలని పై వచనం మనకు గుర్తు చేస్తున్నది. అదేవిధంగా అ.కా 5:28లో “మీరు యెరూషలేమును మీ బోధతో నింపి..” అని చెప్పబడినది. ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ మరియు క్రొత్త మార్గాలను వెదకుచు సువార్తీకరణ ముందుకు కొనసాగిందేకాని ఎప్పుడు ఆగిపోలేదు.
- మనము ఒక స్పందనను కోరుకుంటాము. "పశ్చాత్తాపపడి బాప్తిజం పొందు" అని పేతురు అన్నాడు. “విశ్వసించు” అని పౌలు అన్నాడు. ఒక స్పందన ఆశిస్తున్నారనడానికి ఇది ఒక నిదర్శనం. మనము కూడా ఒక స్పందన కోరుకుంటూ ముందుకు కొనసాగుదామా?
- మన సువార్తీకరణలో వచ్చిన అవకాశాలు విస్తరించేందుకు ప్రయత్నిస్తూ ఇతర వ్యక్తుల కొరకు ముందుకు వెళ్ళు చున్నామా? సంఘ చరిత్రలో విస్తరణ ఒకటి. అ.కా 6:7లో ఈ విధంగా వ్రాయబడినది. “దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూష లేములో బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి.” అ.కా 12:24లో ఈ విధంగా వ్రాయబడినది, “దేవుని వాక్యము ప్రబలమై వ్యాపించుచుండెను.” 19:20 లో ఈ విధంగా వ్రాయబడినది, “ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను.” మనం సంఘ చరిత్రను వీక్షించినప్పుడు, ముందుకు కొనసాగేందుకు అది మనకు విశ్వాసం ఇస్తుంది.




- దేవుడు మనకు అభివృద్ధిని ఇస్తాడని తెలుసు. I కొరి. 3:5-9 ఇదే మనలను ప్రార్థనలో ప్రభువుకు మరింతగా అంకితం చేసుకునేందుకు దోహదపడుతున్నది. మనం చేయవలసినవన్ని మనం చేస్తూ పోతువుంటే, దేవుడు అద్భుతమైన అభివృద్ధిని ఇస్తాడు.

సమయమందును అసమయమందును మనం సువార్తను ప్రకటిస్తూ ముందుకు వెళ్ళాల్సి ఉన్నది. యేసు చేసిన ఈ సువార్త ప్రకటన కన్నా గొప్పది ఏమిలేదు. ఒక సువార్తీకునిగా మనందరం గొప్పగా పని చేయుటకు దేవుడు తన అనుమతిని మనకు ఇచ్చును గాక!